ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 12-03-2026 సంపుటి : 1 సంచిక :264 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం సీరియస్..
## సహించేది లేదంటూ వార్నింగ్..

కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అధికారులపై సీరియస్ అయ్యారు
ప్రజల ప్రాణాల పట్ల ఉదాసీనత ఉంటే సహించమంటూ అధికారులకి సీఎం చంద్రబాబు ఘాటైన వ్యాఖ్యలు చేశారు..



శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం కల్తీ పాలు, వేట్లపాలెం బాణసంచా లాంటి ఘటనలు బాధాకరం కలిగించాయంటూ సీఎం అసంతృప్తి చెందారు.. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవరు వ్యవహరించినా కఠినంగా ఉంటామని అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్వార్థపరుల చేతుల్లోకి పరిస్థితులు వెళ్లడానికి వీల్లేదని అధికారులతో సీఎం అన్నారు.. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.. బాణా సంచా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారని అధికారులని సీఎం ప్రశ్నించారు.. కలెక్టర్లు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందని అలాగే సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## స్టాక్ మార్కెట్‌లో భారీ కుదుపు..

- 1,000ం పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్ -
నిఫ్టీ 50.. 23,900 - 24,000 కిందకు పడిపోయింది



మార్చి 11, 2026 భారతీయ స్టాక్ మార్కెట్‌లో భారీ కుదుపు చోటుచేసుకుంది. బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్‌లు భారీగా పడిపోయాయి. ఇరాన్-ఇజ్రాయెల్-యుఎస్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు భయాందోళనలకు గురవుతున్నారు.

## వంట గ్యాస్ సిలిండర్లపై కేంద్రం శుభవార్త..
## ఇక కష్టాలు తప్పినట్లే...

వంట గ్యాస్ వినియోగదారులకు శుభవార్త..
బుక్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ డెలివరీ..
గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవన్న కేంద్రం..



గత కొద్ది రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం ఏర్పడటమే కాకుండా.. పంపిణీ ఆలస్యమవుతుండటంతో జనాల్లో ఆందోళన మొదలైంది. అంతర్జాతీయంగా చమురు సరఫరా మార్గాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయన్న వార్తలతో.. అసలు గ్యాస్ దొరుకుతుందా లేదా అన్న భయం జనాలకు గురిచేసింది. చాలా మంది ముందు జాగ్రత్తగా బుకింగ్‌లు చేసుకుంటూ గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యుల భయాందోళనలను పటాపంచలు చేస్తూ ఒక అదిరిపోయే శుభవార్త చెప్పింది.ప్రస్తుతం నెలకొన్న కొరత తాత్కాలికమేనని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు కేంద్రం పేర్కొంది. కేవలం రెండున్నర రోజుల వ్యవధిలోనే సిలిండర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. దీనివల్ల ప్రజలు గంటల తరబడి ఏజెన్సీల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఎల్పీజీ ఉత్పత్తిని ఏకంగా 25 శాతం పెంచినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ ప్రకటించింది.

## ఇరాన్‌కు బహిరంగ మద్దతు ప్రకటించిన ముస్లిం దేశం..

- సున్నీ షియా విభేదాలు లేవు.. మనమంతా ఒక్కటే..
- యుద్ధానికి కారణం ఇజ్రాయెలే..
- 'డైలీ సబా' నివేదిక ప్రకారం, ఈ యుద్ధానికి ప్రధాన కారణం ఇజ్రాయెల్ అని ఎర్డోగన్ విమర్శించారు.

ఇరాన్ అమెరికా ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలో సరికొత్త మలుపు చోటుచేసుకుంది. ఇప్పటివరకు తటస్థంగా ఉన్నట్లు కనిపించిన టర్కీ, తొలిసారిగా ఇరాన్‌కు తన బహిరంగ మద్దతును ప్రకటించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.



## ఢిల్లీలో కూటమి ఎంపీల
## ఆత్మీయ కలయిక..

సందడి చేసిన మంత్రి నారా లోకేష్..
కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ఇంట్లో విందు



ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. రామ్మోహన్ నాయుడు మాతృమూర్తి లోకేష్‌ను ఆశీర్వదించారు. రామన్న పిల్లలను ఎత్తుకున్న లోకేష్ వారితో సరదాగా మాట్లాడించారు. పెద్దమ్మ పురందరేశ్వరి ఆశీస్సులు తీసుకున్నారు.. ఎంపీలందరినీ పేరుపేరునా పలకరించారు..

## వివేకా హత్య కేసు.. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ట్రయల్‌కోర్టుకు సుప్రీం ఆదేశం



మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మూడో సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరఫు న్యాయవాది చెప్పారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పేర్కొంది.

## మేం ఐదేళ్లలో 3.30 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
## కూటమి ప్రభుత్వం ఇప్పటికే 3.80 లక్షల కోట్లు చేసింది!

- కూటమి ప్రభుత్వం ఇప్పటికే మూడు బడ్జెట్‌లు పెట్టింది
- అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రజలకు ఏమైనా మంచి జరిగిందా?
- బడ్జెట్‌లో మోసాలు, కల్పిత లెక్కలు మాత్రమే కనిపించాయి
- కూటమి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్లు కాగ్ రిపోర్ట్ చెప్పింది

కూటమి ప్రభుత్వం ఇప్పటికే మూడు బడ్జెట్‌లు పెట్టిందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. దాదాపు 16 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగాయాయని, అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రజలకు ఏమైనా మంచి జరిగిందా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో మోసాలు, కల్పిత లెక్కలు మాత్రమే కనిపించాయని విరామర్శించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్లు కాగ్ రిపోర్ట్ చెప్పిందని పేర్కొన్నారు. తాము ఐదేళ్లలో 3.30 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 3.80 లక్షల కోట్లు చేసిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన పలు అంశాలపై జగన్ మాట్లాడారు.



## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు



అమరావతి: ఆర్థిక వ్యవస్థ గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జగన్ హయాంలో మున్సిపల్ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని పాలసీతో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు."కేంద్రానికి లేఖ రాస్తానని జగన్ చెబుతున్నారు. ఆయన చిట్టా మొత్తం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది. భవిష్యత్తు తరాలకు సంపద

## తెలంగాణ, ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే.

రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతున్న హైవే..
ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు రాకపోకలు..
జూన్ నెలలో అందుబాటులోకి రానున్న గ్రీన్ ఫీల్డ్ హైవే..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థను అనుసంధానించే క్రమంలోనే గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ హైవే ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నిర్మిస్తున్నారు. అయితే సంక్రాంతి సమయంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ హైవేపై తాత్కాలికంగా వాహనాలను అనుమతించారు. కొన్ని కారణాల వల్ల దీనిని మూసి వేయాల్సి వచ్చింది.



## వెలగపూడి అగ్నిప్రమాదం..
## విచారణకు హోంమంత్రి అనిత ఆదేశం

అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు.
ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు.



ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు.అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు.

# సంపాదకీయం

## నితీశ్ నిష్క్రమణ సూచిస్తున్నదేమిటి?

రెండు దశాబ్దాల నాటి మాట. 2006 జనవరిలో హైదరాబాద్‌లోని బాలయోగి ఆడిటోరియంలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన సహచరుడు కేవీపీ రామచంద్రరావు రాత్రింబగళ్లు కష్టపడి ఈ ప్లీనరీని దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లు చూసి పొంగిపోయారు. ఇక ఆ తర్వాత జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కేవీపీకి రాజ్యసభ సీటు ఖాయమేనని ఊహాగానాలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపిక సమీపిస్తున్న సమయంలో ఒక రోజు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను అడిగినప్పుడు కేవీపీకే రాజ్యసభ సీటు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ విషయం వార్తగా రాశాను. మరునాడు దిగ్విజయ్‌సింగ్‌ను మీడియా కలిసినప్పుడు 'కేవీపీకి రాజ్యసభ సీటు ఇస్తారని వార్త వచ్చింది కదా.. ఆయనకే ఇస్తున్నారా?' అని ఒక మిత్రుడు అడిగాడు. 'ఎవరు చెప్పారు మీకు.. ఇంతకీ కేవీపీ ఎవరు?' అని దిగ్విజయ్‌సింగ్ నవ్వుతూ అడిగారు. ఒక్క రోజులోనే కాంగ్రెస్ అధిష్ఠానం మూడ్ మారిపోయింది. వైఎస్ ప్రత్యర్థులు కొందరు ఢిల్లీలో అధిష్ఠానానికి లేనిపోనివి చెప్పి సోనియా మనసు మార్చేశారు. ఆ రోజుల్లో దాదాపు 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. ప్రతి చిన్న విషయానికీ వైఎస్ ఢిల్లీకి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. తన ఆత్మబంధువుకు రాజ్యసభ సీటు వచ్చేందుకు ఆయన మరో రెండేళ్లు వేచి ఉండాల్సి వచ్చింది.వైఎస్ నాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత బలవంతుడనే చెప్పాలి. నాడు వైఎస్ తన కుడిభుజంకు రాజ్యసభ సీటు అడిగిన వెంటనే ఇప్పించలేకపోయారు కాని రేవంత్ వేం నరేందర్ రెడ్డికి సీటు ఇప్పించడంలో కృతకృత్యులు కాగలిగారు. కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో విశ్వాసపాత్రుడుగా ఉన్న వైఎస్ తన సోదరుడు వివేకానందరెడ్డిని రాజీనామా చేయించి తన కుమారుడు జగన్మోహన్‌రెడ్డికి కడప సీటు ఇప్పించాలనుకున్నా అధిష్టానం అందుకు ఒప్పుకోలేదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసుకోవడానికి వైఎస్‌కు చాలా సంవత్సరాలు పట్టింది. ఆయన చనిపోయిన తర్వాత అధిష్టానం ఆయన కుమారుడిపై కేసులు పెట్టించేందుకు కూడా వెనుకాడలేదు. కాని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాలుగేళ్లలోపే పీసీసీ అధ్యక్షుడు కావడం, ఆ తర్వాత నాలుగేళ్లకే ముఖ్యమంత్రి కావడం, రాజ్యసభ సీటు విషయంలోనే కాదు, చాలా అంశాల్లో అధిష్ఠానం ఆయన మాటలకు తలొగ్గేలా చేసుకోవడం వెనుక విజయ రహస్యం ఏమిటి?

తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఎంత రాజకీయ ప్రాముఖ్యత ఉన్నదో, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నదని చెప్పక తప్పదు. ఒకటి మారిన కాంగ్రెస్ అధికార సంస్కృతిని సూచిస్తే రెండవ పరిణామం దేశమంతటా విస్తరిస్తున్న బీజేపీ రాజకీయ అధిపత్య సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న, ఎన్డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన నితీశ్‌కుమార్ సీఎం పదవిని వదులుకోవడంపై ఆ పార్టీ నేతలు ఇప్పటికీ దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేదు. జనతాదళ్(యు) పార్టీ అంతర్గత సమావేశాల్లో పలువురు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించారు. నితీశ్‌కుమార్ 1 అన్నేమార్గ్ నివాసం బయట ఉన్న పార్టీ కార్యాలయాన్ని జేడీ(యూ) కార్యకర్తలు ధ్వంసం చేశారు. నితీశ్ రాజీనామా వెనుక అజ్ఞాత కుట్రదారులు ఉన్నారంటూ నినాదాలు చేశారు. నిన్నమొన్నటి వరకూ నితీశ్ కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ ఊహించలేదు. పైగా నితీశ్ పలు సందర్భాల్లో వారసత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించారు. తన ఇష్టప్రకారమే రాజ్యసభకు రావాలనుకుంటున్నానని నితీశ్ ఎన్ని చెప్పినా ఆయన ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం సహజంగా జరిగిన పరిణామం కాదని ప్రస్తుతం దేశ రాజకీయాలు నడుస్తున్నతీరు గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది.

నిజానికి నితీశ్ పాట్నాను వదులుకుని ఢిల్లీకి రావడానికి అవసరమైన స్క్రిప్టు బీజేపీ ఎప్పటి నుంచో రచిస్తోందని తెలుస్తోంది. ఫిబ్రవరి చివరి వారంలో హోంమంత్రి అమిత్ షా సీమాంచల్ ప్రాంతంలో మూడు రోజుల పాటు జరిగిన పర్యటనలో పార్టీ నేతలతో జరిపిన కీలక చర్చల తర్వాత ఈ మేరకు నిర్ణయం జరిగిందని, మధ్యవర్తుల ద్వారా నితీశ్‌తో సంప్రదింపులు జరిపి తప్పుకోక తప్పదని తేల్చారని రాజకీయ కథనాలు వచ్చాయి. అయితే హిందీ బెల్ట్‌ను పూర్తిగా వశపరుచుకున్న భారతీయ జనతా పార్టీ బిహార్‌ను కూడా పూర్తిగా కైవశం చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యూహరచన చేస్తోంది. బిహార్‌ను పూర్తిగా సైద్ధాంతికంగా స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ పావులు కదిపినందువల్లే ఈ పరిణామం జరిగిందని, తద్వారా మొత్తం ఉత్తర భారతంలో అధికార రాజకీయాలను తన పట్టులోకి తీసుకు రాగలిగిందని అనేక మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 18శాతం ముస్లింలు, బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న బిహార్‌ను హిందుత్వ, జాతీయవాదం విషయంలో ప్రయోగశాలగా మార్చాలని బీజేపీ భావించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఒక రకంగా రక్తరహిత తిరుగుబాటు అని అభివర్ణించినవారు కూడా ఉన్నారు. మండల్ రాజకీయాల మూలంగా బిహార్‌లో పెల్లుబుకిన సామాజిక శక్తుల్లో భాగంగా. సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్ శిష్యులైన లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ తమను ఎవరూ విస్మరించలేని శక్తులుగా ప్రభవించారు. వెనుకబడిన వర్గాలకు ఒక గౌరవం కల్పించారు.అద్వాణీ నిర్వహించిన రామ్ రథయాత్రను లాలూప్రసాద్ అడ్డుకున్న బిహార్‌లోనే బీజేపీ అధికారంలోకి రావడానికి చారిత్రక ప్రాధాన్యత ఉన్నది. ఈ చారిత్రక ప్రాధాన్యతకు వీలుకల్పించిన నితీశ్‌కుమార్ బీజేపీ కోసం తన పదవిని వదులుకోవడం మొత్తం దేశంలో జరిగే కీలక పరిణామాలకు కూడా నాంది కావవచ్చని విశ్లేషించేవారు కూడా ఉన్నారు.

దేశంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 1988లో వీపీసింగ్ నాయకత్వంలో ఉద్భవించిన జనతాదళ్‌కు ఒక చరిత్ర ఉన్నది. 1989లో తెలుగుదేశం భాగస్వామిగా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో అది కీలకపాత్ర పోషించింది. 1991లో అది మూడో అతిపెద్ద పార్టీగా అవతరించింది. పీవీ అనంతరం ఢిల్లీలో యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌లో కూడా జనతాదళ్‌దే కీలక భాగస్వామ్యం. ఆ తర్వాత అది ముక్కలు చెక్కలైనా ఒడిషాలో బిజూ జనతాదళ్, కర్ణాటకలో జనతాదళ్(ఎస్), బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్(యూ) రూపేణా అస్తిత్వం నిలుపుకుంది. కాని ఇప్పుడు బిహార్‌లో జనతాదళ్(యూ) అధికారాన్ని బీజేపీకి అప్పగించడం మొత్తం జనతాదళ్ చరిత్రకు అంతిమ ఘట్టంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒడిషా, కర్ణాటకలో జనతాదళ్ వర్గాలు అస్తిత్వం కోల్పోయేందుకు బీజేపీ అవలంబించిన రాజకీయ వ్యూహాలు చరిత్ర పుటల్లో నమోదు అయ్యాయి. పాత జనతాదళ్‌లో భాగమైన లాలూప్రసాద్ యాదవ్ అవినీతి కేసుల్లో ఇరుక్కుని రాజకీయ విరమణ చేశారు. రాంవిలాస్ పాశ్వాన్ మరణించారు. నితీశ్ నేతృత్వంలోని జనతాదళ్(యూ) చరమఘట్టం ఇపుడే ప్రారంభమైంది.గత ఏడాది జరిగిన బిహార్ ఎన్నికలు పూర్తిగా నితీశ్ నాయకత్వంలోనే జరిగాయి. తొలుత నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ వెనుకాడినప్పటికీ తర్వాత రాజీపడాల్సి వచ్చింది. 'పచ్చీస్ సే తీస్ (2025 నుంచి 2030 వరకు), ఎక్ బార్ ఫిర్ నితీష్' అన్న నినాదంలో ఎన్నికల బరిలో ప్రవేశించారు. కాని మరో నాలుగేళ్లుండగానే, నాలుగు నెలల్లోనే నితీశ్ పాలనకు స్వస్తి పలికారు. అమిత్ షా స్వయంగా దగ్గరుండి రాజ్యసభకు నితీశ్‌తో నామినేషన్ వేయించారు.నిజానికి బీజేపీకి 2020, 2025 ఎన్నికల్లో జేడీ(యూ) కంటే ఎక్కువ సీట్లు వచ్చినప్పటికీ నితీశ్ రాజకీయ అవసరం రీత్యా ఆయననే ముఖ్యమంత్రిగా కొనసాగించింది.

# ఇరాన్‌కు బహిరంగ మద్దతు ప్రకటించిన ముస్లిం దేశం..

అంకారాలో తన పార్టీ ఎంపీలతో జరిగిన రహస్య సమావేశంలో ఎర్డోగన్ కీలక ప్రసంగం చేశారు. "నేను సున్నీని కాదు, వారు (ఇరాన్) షియా కాదు.. మనమందరం ముస్లింలం. ఇది మనమంతా ఏకమవ్వాల్సిన సమయం" అని ఆయన పిలుపునిచ్చారు. సంక్షోభ సమయాల్లో తన సోదర దేశాలకు దూరం అయ్యే వ్యక్తిని తాను కాదని, యుద్ధాన్ని ఆపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

### యుద్ధానికి కారణం ఇజ్రాయెలే..

"యుద్ధం ఇజ్రాయెల్ వల్లే మొదలైంది, వారే దీనిని ఆపాలి. ఒకవేళ అమెరికా దౌత్యానికి ప్రాధాన్యత ఇస్తే యుద్ధం ముగుస్తుంది, ఇందులో టర్కీ మధ్యవర్తిగా చురుకైన పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. టర్కీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నఫ్తాలి బెన్నెట్ మాట్లాడుతూ.. టర్కీ కూడా ఇరాన్ మార్గాన్నే అనుసరిస్తోందని ఆరోపించారు. హమాస్, ఖతార్, సిరియాలతో కలిసి టర్కీ ఒక కొత్త 'సున్నీ ముస్లిం' కూటమిని ఏర్పాటు చేస్తోందని, దీని లక్ష్యం ఇజ్రాయెల్‌కు హాని కలిగించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ దూకుడుగా దాడి చేయని ఏకైక దేశం టర్కీ కావడం గమనార్హం. టర్కీ విదేశాంగ మంత్రి హకన్ ఫిడాన్, ఇతర మంత్రులు ఎంపీలకు ఈ సంక్షోభంపై రహస్య సమాచారాన్ని అందించారు. ఇరాన్‌లో జరుగుతున్న మరణాలను గాజా ఊచకోతతో పోల్చిన టర్కీ పార్లమెంట్ స్పీకర్, అమాయకులు ప్రాణాలు కోల్పోతుంటే తాము మౌనంగా ఉండలేమని తెగేసి చెప్పారు. ప్రస్తుతం ఎర్డోగన్ అటు ఇరాన్, ఇటు అమెరికా మధ్య రాయబారం నడుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, టర్కీ బహిరంగంగా ఇరాన్ పక్షాన నిలబడటం మధ్యప్రాచ్య యుద్ధ సమీకరణాలను పూర్తిగా మార్చివేసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మేం ఐదేళ్లలో 3.30 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
# కూటమి ప్రభుత్వం ఇప్పటికే 3.80 లక్షల కోట్లు చేసింది!

కూటమి ప్రభుత్వం ఇప్పటికే మూడు బడ్జెట్‌లు పెట్టిందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. దాదాపు 16 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగాయాయని, అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రజలకు ఏమైనా మంచి జరిగిందా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో మోసాలు, కల్పిత లెక్కలు మాత్రమే కనిపించాయని విరామర్శించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్లు కాగ్ రిపోర్ట్ చెప్పిందని పేర్కొన్నారు. తాము ఐదేళ్లలో 3.30 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 3.80 లక్షల కోట్లు చేసిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన పలు అంశాలపై జగన్ మాట్లాడారు.'రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఐదు బడ్జెట్‌లు ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. ఇప్పటికే మూడు బడ్జెట్‌లు పెట్టారు. దాదాపు 16 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత రాష్ట్ర ప్రజలకు ఏమైనా మంచి జరిగిందా?. బడ్జెట్‌లో ఆయన మోసాలు, కల్పిత లెక్కలు మాత్రమే కనిపించాయి తప్ప జరిగిన మేలు సున్నా. బడ్జెట్ కేటాయింపులపై గత ప్రెస్ మీట్‌లోనే అడగటం జరిగింది. కాగ్ రిపోర్ట్ కూడా నేను చెప్పిన అంశాలనే రుజువు చేస్తుంది. కూటమి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్లు కాగ్ రిపోర్ట్ చెప్పింది. మా ప్రభుత్వం చివరి సంవత్సరం చేసిన ఖర్చు 2.36 లక్షల కోట్లు, వచ్చిన ఆదాయం 1.73 లక్షల కోట్లు. రెవెన్యూ లోటు 38,683 కోట్లు, ద్రవ్యలోటు 62,720 కోట్లు. 2024 -- 25 మధ్య చేసిన ఖర్చు 2.49 లక్షల కోట్లు, వచ్చిన ఆదాయం 1.68 లక్షల కోట్లు. రెవెన్యూ లోటు 60,285 కోట్లు, ద్రవ్యలోటు 81,071 కోట్లు. చంద్రబాబు మొదటి ఏడాదిలో రాష్ట్రానికి వచ్చే ఆదాయాలు తగ్గాయి. రెవెన్యూ లోటు 56 శాతం పెరిగింది. అప్పులు మాకంటే 30 శాతం పెరిగాయి. మొదటి ఏడాది అసలు ఏ స్కీంలు ఇవ్వలేదు. మేము ఇచ్చిన స్కీములు కూడా రద్దు చేశారు' అని వైఎస్ జగన్ అన్నారు.'2019 -- 24 మధ్య కోవిడ్ పరిస్థితులు ఉన్నా కూడా మానిఫెస్టో అమలు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చాక అప్పులు 2024 -- 25లో 32.55 శాతం అప్పులు చేశారు. ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 39.74 అప్పులు చేశారు. జీఎస్‌డీపీలో మేం చేసిన అప్పులు 4.111 శాతం. జీఎస్‌డీపీలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు 5.089 శాతం. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపటంలో చంద్రబాబు విశ్వాసానికి ఇది ఉదాహరణ. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ఎన్బీసీని ఉల్లగిస్తూనే ఉంటారు. మరోవైపు పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తుంటారు. నెట్ బారోయింగ్ సీలింగ్కు మించి ప్రతిసారి అప్పులు చేస్తారు. మేం ఎప్పుడు ఎన్బీసీ పరిమితి కన్నారూ.12,707 కోట్లు తక్కువగానే అప్పులు చేశాం. చంద్రబాబు మళ్లీ వచ్చాక చేసిన అప్పులు రూ.3.31 లక్షల కోట్లు దాటాయి. చేసిన అప్పులు మొత్తానికి జీవోలు కూడా ఉన్నాయి. మేం ఐదేళ్లలో చేసిన అప్పులు చంద్రబాబు రెండేళ్ల లోపే చేశారు. ఆయన వస్తే ఎందుకు అప్పులు పెరుగుతున్నాయి?. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రాకపోవటమే దానికి కారణం' అని జగన్ ఫైర్ అయ్యారు.'రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుంది. దోచుకో.. పంచుకో.. తినుకో.. అన్నట్లుగా చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు, సహచరులు దేన్నీ వదలటం లేదు. రాష్ట్రంలో లిక్కర్ మాఫియా నడుస్తుంది. అన్నిట్లో దోపిడీ అయితే ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి. విశాఖలో ఐదు వేల కోట్ల విలువైన భూమిని చంద్రబాబు దగ్గరుండి ఆయన సమీప బంధువులకు కట్టబెట్టే కార్యక్రమం చేస్తే ఆదాయాలు ఎలా వస్తాయి. రియల్ ఎస్టేట్ సంస్థలకు అతితక్కువ ధరకు భూములు ఇస్తున్నారు. ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదు. మేము కొవిడ్ సహా అనేక ఇబ్బందులతో రాష్ట్రాన్ని నడిపాం. 365 రోజుల్లో ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ ఉన్నది కేవలం 8 రోజులు మాత్రమే. ఓవైపు మా మీద తప్పుడు ప్రచారం చేస్తారు. మరోవైపు వాళ్ళు చేస్తున్న అప్పులు కూడా దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాగ్ రిపోర్టు స్టేట్మెంట్ 6 ప్రకారం రూ.81,082 కోట్ల అప్పులు చూపిస్తుంటే.. అసెంబ్లీలో రూ.60,485 కోట్లని చెప్పారు. ఇలాంటి రిపోర్టులు ఇచ్చి సభను తప్పుదోవ పట్టించినందుకు లేఖలు రాస్తున్నాం' అని జగన్ చెప్పుకొచ్చారు.

# ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక..

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. రామ్మోహన్ నాయుడు మాతృమూర్తి లోకేష్‌ను ఆశీర్వదించారు. రామన్న పిల్లలను ఎత్తుకున్న లోకేష్ వారితో సరదాగా మాట్లాడించారు. పెద్దమ్మ పురందరేశ్వరి ఆశీస్సులు తీసుకున్నారు.. ఎంపీలందరినీ పేరుపేరునా పలకరించారు.. ఇక, రామ్మోహన్ నాయుడు దంపతులతో ఆత్మీయంగా మాట్లాడిన ఆయన.. వారి పిల్లలను ఎత్తుకొని.. ఆడిస్తూ.. సందడి చేశారు. కాగా, ఈ మధ్య ప్రజా ప్రతినిధులను వారి కుటుంబ సభ్యులతో సహా కలుస్తూ.. వారి యోగ క్షేమాలను సైతం మంత్రి నారా లోకేష్ తెలుసుకున్న విషయం విదితమే..

# తెలంగాణ, ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థను అనుసంధానించే క్రమంలోనే గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ హైవే ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నిర్మిస్తున్నారు. అయితే సంక్రాంతి సమయంలో వామనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ హైవేపై తాత్కాలికంగా వాహనాలను అనుమతించారు. కొన్ని కారణాల వల్ల దీనిని మూసి వేయాల్సి వచ్చింది. అయితే ఈ హైవే పూర్తిగా వాహనదారులకు జూన్ నెలలో అందుబాటులలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.1.87 కోట్ల వ్యయంతో, 162.4 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ హైటెక్ రహదారి పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. భారత్ మాల పరియోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు, ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కానుంది. హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వారికి దూరం 80 కిలోమీటర్లు తగ్గడమే కాకుండా.. ప్రయాణం ఎంతో వేగవంతం అవుతుంది.ఏఐ నిఘా కెమెరాలు, సోలార్ లైటింగ్, 10 ప్రధాన వంతెనలు, 98 అండర్ పాసులతో ఈ రహదారిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ యాక్సెస్ కంట్రోల్ రహదారిని.. భవిష్యత్తులో ఆరు లైన్లకు పెంచుకునేలా డిజైన్ చేశారు. ఈ కారిడార్ వల్ల ఖమ్మం జిల్లాలో లాజిస్టిక్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పడి స్థానిక రైతులకు, వ్యాపారులకు మేలు చేకూరనుంది. అత్యాధునిక సదుపాయాలతో సిద్ధమవుతున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది.

# పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో
# జగన్ గుండెల్లో గుబులు: ఎంపీ కలిశెట్టి



అమరావతి: ఆర్థిక వ్యవస్థ గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జగన్ హయాంలో మున్సిపల్ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని పాలసీతో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు."కేంద్రానికి లేఖ రాస్తానని జగన్ చెబుతున్నారు. ఆయన చిట్టా మొత్తం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది. భవిష్యత్తు తరాలకు సంపద కావాలంటే చంద్రబాబు అవసరమని పవన్ చెప్పారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు పట్టుకుంది. ఐదేళ్లలో ప్రజలకు ఏమీ లేకుండా చేసిన జగన్.. ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది. నకిలీ మద్యంతో జగన్ మహిళల తాళిబొట్లు తెంపారు. ఆయన ప్రెస్ మీట్ పెట్టుకోవచ్చు కానీ.. ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ పథకాలతో మహిళలకు కూటమి ప్రభుత్వం అగ్రస్థానం కల్పించింది. ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం. ఎన్డీయే కూటమిపై ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలి" అని కలిశెట్టి అన్నారు.

# విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**– విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంపై ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఈ. సాల్మన్ రాజు సూచనలు.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ విద్యుత్ ఖర్చులను తగ్గించుకునే అవకాశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రత్యేక వెబినార్ నిర్వహించనుందని ఏపిఈపీడిసిఎల్ ఏలూరు సూపెరింటెండింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారుల కోసం "ఎనర్జీ అండ్ కాస్ట్ సేవింగ్స్ – డిమాండ్ రెస్పాన్స్" అనే అంశంపై గురువారం ఆన్లైన్ వెబినార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్ అదేశాల మేరకు, మద్రాస్ ఐఐటి కి చెందిన ఎనర్జీ టెక్నాలజీ స్టార్టప్ సంస్థ




ఎలిమెంట్స్ ఎనర్జీ భాగస్వామ్యంతో కమర్షియల్ విభాగం అధికారులు ఈ వెబినార్ నిర్వహించనున్నారు. ఈ వెబినార్లో డిమాండ్ రెస్పాన్స్ విధానం, టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించనున్నారు. ఈ విధానంలో విద్యుత్ వినియోగాన్ని పీక్, అఫ్-పీక్ మరియు సాధారణ సమయాలుగా విభజించడం ద్వారా పరిశ్రమలు తమ అధిక విద్యుత్ అవసరమయ్యే కార్యకలాపాలను పీక్ సమయాల నుండి ఆఫ్-పీక్ సమయాలకు మార్చుకోవడం ద్వారా విద్యుత్ వ్యయాన్ని తగ్గించుకునే అవకాశాలను వివరించనున్నారు.

ప్రతిపాదిత టైమ్ ఆఫ్ డే విధానం ప్రకారం హై టెన్షన్ వినియోగదారులకు ఉదయం 5 నుండి 9 గంటల వరకు మరియు సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు పీక్ సమయాలుగా పరిగణించి అదనపు టారిఫ్ అమలు చేయనున్నారని, అలాగే ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్-పీక్ సమయాల్లో పరిశ్రమల వినియోగదారులకు తక్కువ టారిఫ్ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. మిగిలిన సమయాలు సాధారణ టారిఫ్ కింద పరిగణించబడతాయి. అదేవిధంగా 10 హెచ్పి పైబడిన లోడుతో ఉన్న లో టెన్షన్ వినియోగదారులకు సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు పీక్ సమయాల్లో అదనపు టారిఫ్ అమలు చేయనున్నరన్నారు. . అలాగే ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్-పీక్ సమయాల్లో తగ్గించిన టారిఫ్ ప్రయోజనం అందుబాటులో ఉండనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలు మరియు వాణిజ్య వినియోగదారులు విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా. విద్యుత్ బిల్లుల్లో సాధించడంతో పాటు విద్యుత్ గ్రిడ్ పై ఉండే ఒత్తిడిని తగ్గించడంలో సహకరించాలన్నారు. అలాగే విద్యుత్ పంపిణీ మెరుగుపరచడం మరియు వ్యవస్థ సామర్థ్యాన్ని పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులను ఈ వెబినార్లో పాల్గొనాలని సంస్థ ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో సమర్థవంతంగా పాల్గొని విద్యుత్ వినియోగాన్ని మెరుగుపరచిన పరిశ్రమ మరియు వాణిజ్య విభాగాల్లోని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వినియోగదారులకు మొత్తంగా రూ. 10 లక్షల ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వినియోగదారులు మరిన్ని వివరాల కోసం ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్) ఎస్. రాజబాబు, లేదా ఎలిమెంట్స్ ఎనర్జీ ఫౌండర్ ఆన్సన్ సాండో 9445613791 ఫోన్ నంబర్, ంబజూజూశీతీఏవశ్రీవ-ఎవత్ంవఅవతీస్త్రఱవం.ఱశీఎ ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

# జీజీహెచ్ ఆర్.ఎం.ఓ.కు మంత్రి సీరియస్ వార్నింగ్

**– పేషెంట్ల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏంటి**
**– శిశువు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సీరియస్ అయ్యారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో బిజీబిజీగా ఉన్న మంత్రికి ఏలూరు జీజీహెచ్ లో జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటనపై ఆరాతీశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని, పేషెంట్లను జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ పై మండిపడ్డారు. తాజాగా నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన మహిళ నాగలక్ష్మి డెలివరీ నిమిత్తం ఏలూరు జీజీహెచ్ లో చేరారు. నాగలక్ష్మికి డెలివరీ చేయాల్సిన డాక్టర్ అథియా డెలివరీ డేట్ ఇంకా



రాలేదనే కారణంతో డెలివరీ ఆలస్యం చేశారని, దీంతో శిశువు మృతిచెందిందని నాగలక్ష్మీ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ కు మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. శిశువు చనిపోయిన విషయాన్ని నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచిపెట్టి,బాధ్యత లేకుండా వెళ్లిపోవడం ఏంటని నిలదీశారు? గతంలోనూ నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారి విషయంలోనూ ఏలూరు జీజీహెచ్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, తనకు నివేదిక ఇచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఎం.ఓ ను మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ఎవర్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు.

# గూగుల్ డేటా సెంటర్‌ను అడ్డుకోవడం రాష్ట్ర భవిష్యత్తుతో ఆటలు: డా. యం. ఉమేష్ రావు

శ్రీకాళహస్తి,మార్చి 11,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై హైకోర్టులో పిల్ వేయించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు ఆరోపించారు. తిరుపతి వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ద్వారా పిల్ వేయించడం జగన్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ విశాఖకు రావడం రాష్ట్రానికి గర్వకారణమని, ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. అయితే మొదట



ఈ ప్రాజెక్టును 'గోడౌన్'గా విమర్శించిన వైసీపీ నాయకులు, ఇప్పుడు అదే ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాలు చేయడం విచారకరమన్నారు. జగన్ రెడ్డి పాలనలో పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, కియా మోటార్స్ వంటి సంస్థల విషయంలో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొస్తున్న పెట్టుబడులను కూడా అడ్డుకునే ప్రయత్నాలు చేయడం రాష్ట్ర యువతకు అన్యాయం చేయడమేనని అన్నారు. గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థ విశాఖకు వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని ఉమేష్ రావు పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి. నారాయణ, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పార్లమెంట్ నాయకులు మణి, రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**– ఘనంగా జరపాలని పిలుపునిచ్చిన పార్టీ మండల అధ్యక్షులు తాంద్ర రాజేష్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 12వ తేదీన 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ మండల అధ్యక్షులు తాంద్ర రాజేష్ పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, కుక్కునూర్ లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ప్రియతమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గమవిగ్రహానికి పూలమాలలు సమర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండల నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గ్రామంలో కూడా మన పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించి పార్టీ జెండాను ఎగరవేసి కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని సూచించారు. మీ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు, వీడియోలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్ట్ చేయాలని కోరారు.

# భక్తుల సందడిలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ నల్లగంగమ్మ జాతర

**– పకడ్బందీ పోలీసు బందోబస్తుతో నల్లగంగమ్మ జాతర సవ్యంగా ముగింపు**

శ్రీకాళహస్తి,మార్చి 11,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూర్‌పేట తేట్టు వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ నల్లగంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడి సవ్యంగా పూర్తయ్యాయి. ఆలయ చైర్మన్ కంఠ రమేష్, సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జాతర మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య కనుల పండుగగా కొనసాగాయి. అమ్మవారి దర్శనార్థం భారీగా తరలివచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకుని ముడుపులు సమర్పించుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా టూ టౌన్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ నాగరాజు స్వయంగా జాతర ప్రాంతాన్ని పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా జాతరలో నిర్వహించిన ఊరేగింపులు కూడా పోలీసు శాఖ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ భక్తుల సహకారం, పోలీసు సిబ్బంది సమన్వయంతో జాతర మహోత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. మద్యం సేవించి వచ్చి ఆకతాయితనానికి పాల్పడే వారిపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం మీద సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు శాఖ చాకచక్యంగా విధులు నిర్వహించడంతో శ్రీశ్రీశ్రీ నల్లగంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిశాయి.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేసిన సేవాభావి కోటేశ్వర బాబు



శ్రీకాళహస్తి,మార్చి 11,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్‌పేట, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు సంఘ సేవకుడు యల్లంపాటి కోటేశ్వర బాబు పరీక్షలకు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 65 మంది విద్యార్థులకు పెన్‌లు, పెన్సిళ్లు, స్కేల్‌లు తదితర పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలని, ధైర్యంగా మరియు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కోవాలని కోటేశ్వర బాబు సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కోటేశ్వర బాబు చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

# జగద్గురువుల దర్శనం కలగడం అదృష్టం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి,మార్చి 11,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధిశేఖర భారతి మహాస్వామీజీ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జగద్గురువులతో కలిసి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. శృంగేరి పీఠాధిపతిని కలవడం, స్వామివారి దర్శనం కలగడం తనకు ఎంతో దర్శన భాగ్యంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ భాను ప్రకాష్, ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, కోలా ఆనంద్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. దర్శనానంతరం జగద్గురువుల ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

గాయత్రి వార్తలు 12-03-2026

# న్యాయవాది పిచ్చయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ షేక్ గౌస్

గాయత్రి వార్తలు



కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు ప్రభుత్వ సివిల్ న్యాయవాది పాశం పిచ్చయ్యను రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాశం పిచ్చయ్య న్యాయ రంగంలో చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ శాలువా తో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ప్రజలకు న్యాయం అందేలా కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాశం పిచ్చయ్య చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సమాజంలో న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన బండి పద్మనాభం పాల్గొన్నారు

# అక్రమ వసుల్లగా మారిన గిద్దలూరు ఆర్టీసీ డిపో.

**- ఆర్టీసీ డిపో దగ్గరికి పనుల నిమిత్తం, కార్గో పార్సిలకు, వచ్చిన ద్విచక్ర వాహనల బండ్ల ప్లెగ్గ పీకేస్తున్న పార్కింగ్ టెండర్దారులు.**

**- 5 నిమిషాల వరకే ఆర్టీసీ బస్టాండ్లో పార్కింగ్ చేసుకోవాలి. ఆ పైన అయితే డబ్బులు చెల్లించాలి అంటున్న గిద్దలూరు ఆర్టీసీ ఇన్చార్జి డిఎం గారు.**

**- బండ్ల ప్లగ్గులు అడిగినందుకు వంద రూపాయలు ఇస్తే ప్లగ్ ఇస్తానంటున్నా పార్కింగ్ నిర్వాహకులు.**

**- ప్రయాణికులపై అడ్డంగా దోచుకుంటున్న ఆర్టీసీ అధికారులు, పార్కింగ్ నిర్వాహకులు.**

గాయత్రి వార్తలు

మార్కాపురం జిల్లా గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల అవసరాల మిత్యము, కార్గో పార్సెల్ తీసుకునేందుకు, ప్రయాణికుల కుటుంబ సభ్యులను రిసీవ్ చేసుకునేందుకు బస్టాండ్ ఆవరణంలో ఐదు నిమిషాలు మాత్రమే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు వీలుంటుంది ఆపై గా వాహనాలు నిలుపుతే ప్రవేటు పార్కింగ్ ప్లేస్ లో చలానా తీసుకోవాలని ప్రయాణికుల ద్విచక్ర వాహనాల ప్లగ్గులు పీకేసి పార్కింగ్ నిర్వాహకురాలు. ప్లగ్ అడిగినందుకు వంద రూపాయలు ఇస్తే ప్లగ్ ఇస్తానంటున్నా పార్కింగ్ నిర్వాహకులు.ఆర్టీసీ బస్టాండ్ లో అవినీతి కొనసాగుతుందని సిఐటియు నాయకులు టీ ఆవులయ్య అన్నారు.



ప్రయాణికుల అవసరాన్నకి వచ్చినప్పుడు ఐదు నుండి పది నిమిషాలు మాత్రమే ఆర్టీసీ బస్టాండు ఆవరణలో బైక్లు పార్కింగ్ చేసుకోవాలని ఆ పైగా ఎక్కువ టైం ఉంటే పార్కింగ్ ప్లేస్ లో చలానా కట్టి బండ్లను పార్కింగ్ చేసుకోవాలని. ఐదు పది నిమిషాలకు చలాన కట్టి పార్కింగ్ చేసుకోవడం అనేది దుర్మార్గమైన చర్య అన్నారు. ప్లగ్గులు పీక్కుపోయి వంద రూపాయలు ఇస్తే ఇస్తామని డిమాండ్ చేయడం ఆర్టీసీ అధికారులకు అక్కడ పార్కింగ్ నిర్వహణ చేస్తున్న నిర్వాహకులకు మధ్య కుదిరిన ఒప్పందం లాగా ఉందని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణమంతా ప్రైవేటు వ్యక్తులకు లీజుకి ఇవ్వడంతో ప్రయాణికులకు పార్కింగ్ చేసుకొనేందుకు స్థలం లేకపోవడంతో బస్టాండు ఆవరణలో ఉన్న కార్గో పార్సిల్ దగ్గర వాహనాలు నిలుపుకున్నందుకు ప్లగ్గులు తీసుకుపోయి 100 రూపాయలు ఇవ్వాలి డిమాండ్ చేయడం సరైనది కాదని అన్నారు .జిల్లా ఆర్టీసీ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ఈ దౌర్జన్యాలను వసూళ్లను ఆపాలని అన్నారు.

# కందులు కొనుగోలు కేంద్రం పరిశీలన

**- మండల వ్యవసాయాధికారి పి మధుబాబు**



గాయత్రి వార్తలు

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులు విక్రయించుకొని మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు తెలిపారు బుధవారం మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో పెద్దగోగులపల్లి రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని కందుల కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8000/-, అలాగే శనగలు కనీస మద్దతు ధర రూ.5875/- రూపాయలుగా ఉందని, రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని లబ్ధి పొందాలని రైతులకు తెలిపారు.మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించికోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

గాయత్రి వార్తలు



మండలంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో విద్యార్థులకు వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ తన సొంత నిధులతో బుధవారం కోవిలంపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి స్వచ్ఛందంగా చేపట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ స మండుతున్న ఎండల మధ్య విద్యార్థులకు చల్లదనాన్ని అందించేందుకు ప్రతిరోజూ సుమారు 200 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం కలిగిస్తున్న పాఠశాల సిబ్బంది అమడసాని బాలకేశవరెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఎండలను దృష్టిలో పెట్టుకొని వారికి తగిన సహాయం అందించడం తన కర్తవ్యంగా భావించానన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మూరం మస్తాన్ రెడ్డి చొరవతో గత సంవత్సరం కూడా పాఠశాలలో దాతల సహకారంతో ఉచిత మంచినీరు మజ్జిగ అందించారని చెప్పారు అలాగే పాఠశాల అభివృద్ధికి సిమెంటు బల్లలు ఏర్పాటు చేయడం వంటి పలు సేవా కార్యక్రమాలను దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ యం మస్తాన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి షేక్ రజాబ్ బాషా, సందలూరి పెద్ద కాశయ్య, కాలువ నరసయ్య, షేక్ ఖలీల్, ముడియాల గోపి, షేక్ నాయబ్ రసూల్, పాసిం సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏలూరు జీ.ఎన్.టీ. రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబ్ డ సింధు బ్యాంకు నూతన బ్రాంచ్ కు బుధవారం ప్రారంభోత్సవం జరిగింది.ఆ బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంక్ అధికారులు చూడాలని, అదేవిధంగా వినియోగదారులు కూడా నియమనిబంధనలు పాటిస్తూ బ్యాంక్ అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- అమడసాని బాలకేశవరెడ్డి**

గాయత్రి వార్తలు



కనిగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని అమరావతి ప్రాంగణంలో గురువారం ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సంస్థల సహకారంతో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ చదివిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మహిళలకు 18 నుంచి 28 సంవత్సరాల వరకు, పురుషులకు 18 నుంచి 26 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు టీసీ, మార్కుల జాబితా, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, రెండు ఫోటోలు, అలాగే ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. జాబ్ మేళా ద్వారా అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# జిల్లా కలెక్టర్ల రాష్ట్ర సదస్సులో జిల్లా కలెక్టర్, మంత్రులు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర మంత్రులతో బుధవారం నుండి రెండురోజుల పాటు జరగనున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో మొదటిరోజు బుధవారం సదస్సులో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు.కలెక్టర్ల సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.మొదటి రోజు కలెక్టర్ల సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది.

# కనిగిరిలో భారీ మెగా జాబ్ మేళ...

గాయత్రి వార్తలు

స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సంయుక్త సహకారంతో కనిగిరిలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ జాబ్ మేళాలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థలైన హీరో, ఇండోసోలార్ మరియు డైకిన్ వంటి కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన వారికి తక్షణమే అపాయింట్మెంట్ లెటర్లు




అందజేయడంతో పాటు వెంటనే విధుల్లోకి తీసుకునే అవకాశం కల్పిస్తున్నారు.ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నెల్లూరులోని శ్రీ సిటీలో పని చేయాల్సి ఉంటుంది. నెలకు 20,000 రూపాయల వేతనంతో పాటు, సంస్థ తరపున ఉచిత బస్సు సౌకర్యం మరియు క్యాంటీన్‌లో ఉచిత భోజన వసతి కల్పిస్తారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ వంటి విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చు. వయస్సు పరిమితి విషయానికి వస్తే మహిళలు 18 నుండి 28 ఏళ్ల లోపు, పురుషులు 18 నుండి 26 ఏళ్ల లోపు ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట టీసీ, మార్కుల జాబితా, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోల ఒరిజినల్స్‌తో పాటు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఇతర పూర్తి వివరాల కోసం 7032088330, 9502382204 లేదా 08402-272727 నంబర్లను సంప్రదించాలని కోరడమైనది.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.